ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com    WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-08-2025,శుక్రవారం

# మూసీ నదిలో బోటింగ్

## తెలంగాణ ప్రభుత్వం సుందరీకరణ



**హైదరాబాద్,ఆగస్టు22:** నగర వాసులకు మూసీ నదిలో బోటింగ్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి రానుంది.తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణ,ప్రక్షాళన ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రతిపాదనను వేగవంతం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో నది పునరుజ్జీవనం,నాగోలుగండిపేట మెట్రో రైల్ విస్తరణతో అనుసంధానించి,నగరానికి కొత్త పర్యాటక ఆకర్షణను జోడించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.మూసీ సుందరీకరణ:బోటింగ్ ప్రాజెక్టు వివరాలు మూసీ నదిని పర్యాటక కేంద్రంగా మార్చే బృహత్తర ప్రణాళికలో భాగంగా బోటింగ్ సౌకర్యం ప్రతిపాదించబడింది.నది ప్రక్షాళన: నదిలోని కలుషిత నీటిని తొలగించి,కృష్ణా,గోదావరి నదుల జలాలను తరలించి స్వచ్ఛమైన నీటితో నింపనున్నారు.39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం ద్వారా నీటి నాణ్యతను మెరుగుపరచనున్నారు.చెక్ డ్యామ్‌లు: ఏడాది పొడవునా నీటిమట్టం స్థిరంగా ఉంచేందుకు 56 కి.మీ.పొడవున చెక్ డ్యామ్‌లు నిర్మించనున్నారు.ఇవి బోటింగ్ నిర్వహణకు కీలకం.ప్రారంభ ప్రాంతం: నార్సింగి, బాపూఘాట్, హైకోర్టు,చాదర్‌ఘాట్,నాగోలు మార్గంలో బోటింగ్‌కు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయనున్నారు.రోడ్ కమ్ మెట్రో రైల్ విస్తరణతో అనుసంధానం మూసీ బోటింగ్ ప్రాజెక్టును హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2లో భాగమైన నాగోలుగండిపేట (40 కి.మీ.) ఈస్ట్‌వెస్ట్ కారిడార్‌తో అనుసంధానం చేయనున్నారు.ఈ కారిడార్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ ను కలుపుతూ,మూసీ వెంట రోడ్, మెట్రో కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది.ప్రాజెక్టు నిధులను మూసీ సుందరీకరణ, బోటింగ్ కోసం ప్రత్యేకంగా కేటాయించనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, మాస్టర్ ప్లాన్ 2023 డిసెంబర్ 13న జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ >>2

# ట్రంప్ సుంకాల క్రమంలో భారత్‌కు చైనా మద్దతు

### .50 సుంకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం

### .ఫేయ్‌హోంగ్. ఇరు దేశాలు వ్యూహాత్మకంగా కలిసి పనిచేయాలి



**న్యూఢిల్లీ,ఆగస్టు22:** అమెరికా విధించిన భారీ సుంకాల పరిస్థితుల్లో భారత్‌కు చైనా సపోర్ట్‌గా నిలిచింది.ఇప్పటికే భారత్‌రష్యా వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే నిర్ణయం తీసుకోగా,ఇప్పుడు చైనా కూడా భారత్‌తో చేతులు కలిపింది.గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చైనా రాయబారి షూ ఫేయ్‌హోంగ్ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన 50 సుంకాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఫేయ్‌హోంగ్ వ్యాఖ్యానిస్తూ,ఈ సుంకాలు అన్యాయంగా ఉన్నాయని చెప్పారు.ఇవి అభివృద్ధి చెందుతున్న దేశాలను దెబ్బతీయనున్నాయన్నారు.ఇప్పుడు పరస్పర అనుమానాలను వీడే సమయం,అన్నారు ఫేయ్‌హోంగ్. ఇరు దేశాలు వ్యూహాత్మకంగా కలిసి పనిచేయాలి,అని చెప్పారు.వివాదాలకు ముగింపు చర్చల ద్వారానే చైనా రాయబారి స్పష్టం చేశారు–వివాదాలను బలవంతంగా కాక,చర్చలతో పరిష్కరించాలి.ఈ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.భారత్‌లో తయారవుతున్న నిత్యావసరాల ఉత్పత్తులకు చైనా తలుపులు తెరుస్తున్నట్టు తెలిపారు. ఇది భారత ఎగుమతిదారులకు పెద్ద అవకాశమే.విలేకరులు ప్రధాని మోదీ పర్యటన గురించి ప్రస్తావించగా,షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో మోదీ హాజరుకి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.చైనా,భారత్‌లు ఆసియాలో డబుల్ ఇంజన్ ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల ఐక్యత ప్రపంచానికి లాభం అని అన్నారు.ఫేయ్‌హోంగ్ అభిప్రాయాన్ని ఇలా తెలిపారు:"సాధారణ వ్యాపారకన్నా,వ్యూహాత్మక విశ్వాసమే ముఖ్యమైనది.ఇది భవిష్యత్తు సహకారానికి బలాన్నిస్తుంది.అమెరికా ట్రంప్ సుంకాల వత్తిడిలో చైనా భారత్‌కు సానుభూతి చూపడం విశేషం. ఇది వ్యాపార మిత్రత్వం కంటే గొప్ప సంకేతం.




# ఈ నెల 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

**హైదరాబాద్,ఆగస్టు22:**తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్,పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపులు జరగకపోతే ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం నుంచి రూ.1,400 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని అసోసియేషన్ పేర్కొంది.ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతకు కారణాలు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం,ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.1,400 కోట్ల బకాయిలు చెల్లింపులు ఆలస్యం కావడంతో ఆసుపత్రుల నిర్వహణ భారంగా మారిందని పేర్కొన్నారు.గతంలో క్రమం తప్పకుండా చెల్లింపులు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీఇచ్చింది,కానీ ఆహామీ నెరవేర్చలేదని అసోసియేషన్ గుర్తుచేసింది. దీంతో ఆసుపత్రులు సిబ్బంది జీతాలు,మందుల కొనుగోలు,ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.ఈ ఆర్థిక భారం కారణంగానే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ప్రకటించింది.బాధితులు–పేదలు,ఉద్యోగులు,జర్నలిస్టులు ఈ నిర్ణయం వల్ల ఆరోగ్యశ్రీ పథకంపై ఆధారపడిన లక్షలాది మంది పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.ఇది కేవలం పేదలకే కాకుండా,ఉద్యోగులు మరియు జర్నలిస్టులకు ఉద్దేశించిన హెల్త్ స్కీమ్‌లపై కూడా ప్రభావం చూపుతుంది. ప్రభుత్వం ఈసమస్యను పరిష్కరించకపోతే,జర్నలిస్ట్ మరియు ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ల కింద కూడా సేవలు నిలిపివేస్తామని హెచ్చరించింది.ఈ పరిస్థితి వల్ల ప్రజారోగ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం పడుతుంది.ప్రభుత్వ స్పందనపై ఎదురుచూపు ప్రస్తుతం ఈ విషయంపై తెలంగాణ >>2

# సినీ కార్మికుల సమ్మెకు తెర



**హైదరాబాద్,ఆగస్టు22:**ఈ నెల 4న వేతన పెంపు కోసం తెలుగు సినీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే.18 రోజుల పాటు పరిశ్రమ స్తంభించిన ఈ సమ్మెకు ఇప్పుడు ముగింపు వచ్చింది.తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో నిర్మాతలు కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచడాన్ని అంగీకరించారు. ఫలితంగా, ఈ రోజు నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.మెగాస్టార్ చిరంజీవి హర్షం వేతన పెంపుపై చిరంజీవి,ఈ పరిష్కారం సాంఘిక మరియు పరిశ్రమకు అందించిన ప్రగతి అని పేర్కొన్నారు. ఆయన ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సినిమా పరిశ్రమ లోని ఇలాగే సమస్యలను సులభంగా పరిష్కరించడం సానుకూలంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో చిరుస్పందన చిరంజీవి ఎక్స్ (పూర్వపు ట్విట్టర్) వేదికగా ఒక స్పెషల్ పోస్టు పెట్టారు.పోస్టులో ఆయనఇలా పేర్కొన్నారు:ఎంతో జటిలమైన ఇండస్ట్రీ సమస్యను చాలా సామరస్య పూర్వకంగా,ఇటు నిర్మాతలకు,అటు కార్మికులకు సమన్యాయం జరిగే విధంగా పరిష్కరించిన తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అంతేకాక,తెలుగు చిత్రసీమ అభివృద్ధికి సీఎం తీసుకొస్తున్న చర్యలు అభినందనీయమని కూడా ఆయన తెలిపారు.హైదరాబాద్, సినిమా పరిశ్రమ హబ్ గాచిరంజీవి ట్వీట్ ప్రకారం,హైదరాబాద్‌ను దేశానికి మాత్రమే కాదు,ప్రపంచ చలన చిత్ర రంగానికి ఓ హబ్ గా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కనడం,దానికి చేస్తున్న కృషిహర్షకరమైన దనిఆయన అభిప్రాయపడ్డారు.చిరంజీవి చివరగా,తెలుగు సినిమాప్రవేశం కలిసి మెలిసి ముందుకు సాగాలని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జనహిత పాదయాత్ర విజయవంతం చెయ్యాలి



**కరీంనగర్‌టౌన్,ఆగస్టు22:** జనహిత పాదయాత్ర రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో మొదట దశలో జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్‌తెలిపారు.గురువారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్,ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీచొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షినటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుందన్నారు.సంక్షేమ పథకాల గురించి ప్రజలతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యక్రమంగా తీసుకొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, అనుబంధ సంఘాలకు, పార్టీ అభిమానులకు విజప్తి చేశారు. జనహిత పాదయాత్ర ద్వారా 19 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలతో చర్చిస్తూ వారికి అందుతున్న వాటిపై ఆరా తీస్తూ,వారి కష్టాలు తెలుసుకుంటారని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ పక్షాన వారికి అండగా ఉంటూ,ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షినటరాజన్ ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ఈయాత్ర కొనసాగుతుందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోఆర్డినేట్ చేస్తున్నారనీ తెలిపారు.24న సాయంత్రం పాదయాత్ర తర్వాత గంగాధరలో బస ఉంటుందన్నారు.ముఖ్య కార్యకర్తలతో 25న ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమ దానం,మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షినటరాజన్ పాల్గొంటారనీ తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,ఆర్టీసీ బస్సుల యజమానులు,సోలార్ యజమానులు, ఇందిరాక్యాంటీన్ యజమానులుగా ఉన్నమహిళలతో మీనాక్షినటరాజన్,పీసీసీ చీఫ్ ఇంటరాక్షన్ ఉంటుందన్నారు.జిల్లా ముఖ్య కార్యకర్తలతోపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మీనాక్షినటరాజన్ ఇష్టాగోష్టితో మాట్లాడతారనీ వివరించారు. కేటీఆర్ వాఖ్యలపై మంత్రి పొన్నం కౌంటర్:కేటీఆర్ భాష థర్డ్ క్లాస్ కి మారిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణ బిడ్డగా రాజ్యాంగంలో అపార అనుభవంఉండి,పేద గ్రామీణ వ్యవసాయం కుటుంబం నుండి వచ్చిహైకోర్టు,సుప్రీంకోర్టు జడ్జి గా చేసిన వ్యక్తి సుదర్శన్‌రెడ్డి అని తెలిపారు.

# నేడు ఢిల్లీలో సీఎం చంద్రబాబు బిజీబిజీ!



**విజయవాడ,ఆగస్టు22:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు ఢిల్లీలో పలుకీలక సమావేశాల్లో పాల్గొననున్నారు.రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక,అభివృద్ధి ప్రణాళికలపై చర్చించేందుకు ఈపర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.ఆర్థిక అంశాలపై చర్చ ఈరోజుమధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్‌తో సమావేశం అవుతారు.ఈ భేటీలో రాష్ట్రానికి రావాల్సిన కేంద్రనిధులు,పోలవరం ప్రాజెక్టు బకాయిలు,అలాగే విభజన హామీల అమలు పైచర్చించే అవకాశం ఉంది.ఆ తర్వాత మధ్యాహ్నం 3:15 గంటలకు 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనగడియాతో సమావేశ మవుతారు.ఈ భేటీలో రాష్ట్రానికి ఆర్థిక సంఘం ద్వారా రానున్న నిధులు,ఆర్థిక వనరుల పెంపుదల పైచర్చజరపనున్నారు.సాంకేతిక,అభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక అంశాల తర్వాత, సాయంత్రం 5గంటలకు చంద్రబాబువరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో వివిధ దేశాల నాయకులతో భేటీ అయ్యే అవకాశంఉంది.ఆతర్వాత,కేంద్ర సాంకేతికశాఖ కార్యదర్శి అభయ్ కరందికర్‌ను కలిసి రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధి, >>2

# ప్రభుత్వాల వైఫల్యం వల్లే యూరియా కొరత



**హైదరాబాద్,ఆగస్టు22:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లే రాష్ట్రంలో యూరియా కొరతా ఏర్పడి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ ఆరోపించారు. ప్రభుత్వాలకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు ఒక్క యూరియా బస్తా కోసం తిండి తిప్పలు లేక క్యూలైన్లు కడుతున్నారని ఏ రాష్ట్రంలో లేని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా గతంలో యూరియాను నిలువవుంచి రైతులకు ఎన్ని బస్తాలైనా అందజేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని. రైతులు ఒక్క యూరియా బస్తా కోసం రోడ్డు ఎక్కే దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి ఇస్తున్నట్లు ప్రకటించిందని ఇది సరిపోదని రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇచ్చి రైతుల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ లు మిగతా బిజెపి ఎంపీలు యూరియా కొరతపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.

# ఈరోజు బంగారం, వెండి ధరలు - 22 ఆగస్టు



**న్యూఢిల్లీ,ఆగస్టు22:** ఆగస్టు నెలలో బంగారం,వెండిధరల్లో ఎగుళ్లు పడుళ్లకొనసాగుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు,డిమాండ్ మరియు సరఫరా ఆధారంగా ధరల్లో మార్పులు వస్తున్నాయి.ఈ రోజు (22 ఆగస్టు) 24 క్యారెట్ బంగారం ధర.1,00,910 ప్రతి 10 గ్రాములకు ఉండగా,22 క్యారెట్ బంగారం ధర92,460 ప్రతి 10 గ్రాములకు ఉంది.అదే సమయంలో వెండి ధర ..1,16,100 ప్రతి కిలోకు నమోదు అయ్యింది.ప్రధాన నగరాల్లో బంగారంధరలు(22ఆగస్టు)ఢిల్లీ–24:1,00,910+22రీ:92,460,అయోధ్య–241,00,910+22:92,460చండీగఢ్–24రీ:1,00,910+22:92,460హైదరాబాద్–24రీ:1,00,760+22:92,310,జైపూర్–24:1,00,910+22:92,460,లక్నో–24:1,00,910+22:92,460,ప్రధాననగరాల్లోవెండిధరలు(22ఆగస్టు),ఢిల్లీ–..1,16,100కిలో,అయోధ్య–1,16,100కిలో,చండీగఢ్–1,16,100 కిలో,హైదరాబాద్–1,26,100కిలో,జైపూర్–1,16,100 కిలో



# భారీగా పెరిగిన టమాటా ధరలు

**హైదరాబాద్,ఆగస్టు22:** రాష్ట్రంలో టమాటా ధరలు భారీగా పెరిగాయి.మొన్నటివరకు ధరలు పడిపోయి కిలో టమాటా ధర రూ.20 నుంచి 30ఉండగా,తాజాగా ఒక్కసారిగా పెరిగింది.ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్లో కిలో టమాటా ధర రూ.60నుంచి70పలుకుతుంది.ఇటీవల కురిసిన భారీవర్షాల కు రాష్ట్రంతో పాటు,వివిధ రాష్ట్రాల్లో సైతం టమాటా పంటలు దెబ్బతిన్నాయి.దీంతో డిమాండ్కు తగ్గ టమాటా లేకపోవడంతో దాని ప్రభావం ధరల పైపడి ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంతోపాటు,ఆంధ్రప్రదేశ్,కర్నాటక తదితర రాష్ట్రాల్లో కూడా వర్షాలకు తోటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోయింది.దీంతో రాష్ట్రానికి వచ్చే టమాటా సరఫరా కూడా ఆగిపోవటం ధరల పెరుగుదలకుకారణంగా చెబుతున్నారు.ప్రస్తుతం మార్కెట్కు గతంతో పోల్చితే సగం మాత్రమే దిగుమతి అవుతోంది.మరికొన్ని రోజులపాటు వర్షాలు ఇలాగే కొనసాగితే పంట తీవ్రంగా దెబ్బతినే అవకాశంఉందనే ఆందోళనవ్యక్తమవుతోంది. దీంతో దిగుబడి తగ్గిధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి.



# స్వేచ్ఛ కావాలంటే పెళ్ళికి దూరంగా ఉండండి

**న్యూఢిల్లీ,ఆగస్టు22:** వివాహ బంధం అంటే కేవలం ఒక ఆచారం,ఒక వేడుక మాత్రమే కాదు.అది జీవితాంతం ఇద్దరిని ఒకే గూటిలో కట్టిపడేసే బంధం.భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన, మానసిక ఆధారం,భావోద్వేగ సహకారం అన్నీ కలిసినపుడే ఆ బంధం బలంగా నిలుస్తుంది.తాజాగా భార్యాభర్తల బంధం,విడాకులు, పిల్లల సంరక్షణ వంటి అంశాలపై విచారణ జరుగుతున్న ఒక కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.ఇద్దరు పిల్లలున్న ఒక జంట విడాకుల కోసం కోర్టు ను ఆశ్రయించింది. భార్య తన వాదనలో..నేను నా భర్తపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించాలనుకుంటున్నాను" అని తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.వి.నాగరత్న,జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.సంపూర్ణ స్వాతంత్రం కావాలంటే పెళ్లే చేసుకోకూడదు"అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎవరిపై ఆధార పడకుండా జీవించాలని ఈ కేసులో భార్యాభర్తలు ఇద్దరు కూడా విద్యావంతులు,స్థిరపడినవారు.భర్త సింగపూర్‌లో పని చేస్తుండగా.భార్య హైదరాబాద్ నుంచి విచారణలో వర్చువల్‌గా పాల్గొన్నారు.ముఖ్యంగా భార్య.తన భర్తతో కలిసుండాలని లేదని చెప్పింది.గతంలో అతడితోపాటు సింగపూర్ వెళ్తే.తమను సరిగ్గా చూసుకోలేదని వాపోయింది.డబ్బుల విషయంలో గొడవలు జరిగినట్లు వివరించింది.అందుకే తాను ఎవరిపై ఆధార పడకుండా జీవించాలని నిర్ణయించుకున్నట్లు వివరించింది.కానీ న్యాయస్థానం >>2

## మూసీ నదిలో బోటింగ్

>> రెడ్డి మూసీ సుందరీకరణ, రోడ్ కమ్ మెట్రో రైల్ కనెక్టివిటీపై సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు. 2024లో సీఎం లండన్, దుబాయ్, సియోల్ పర్యటనల్లో థేమ్స్ నది, హాన్ రివర్ వంటి అంతర్జాతీయ మోడళ్లను పరిశీలించి, మూసీని ఆ దిశగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.ఆర్థిక, సాంకేతిక ప్రణాళిక ఆర్థిక నిర్వహణ: మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో చేపడతారు. మొత్తం ..1.5 లక్షల కోట్ల వ్యయంలో మెట్రో విస్తరణ, రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,సీవేజ్ ట్రీట్‌మెంట్, బోటింగ్ సౌకర్యాలు ఉన్నాయి.సాంకేతిక అంశాలు: సింగపూర్‌కు చెందిన మీన్‌హార్ట్ గ్రూప్ మూసీ సుందరీకరణకు సిమ్యులేషన్ మోడల్స్ సమర్పించింది. హైడ్రాలిక్ అధ్యయనాల ద్వారా నీటి ప్రవాహం,నిల్వ వ్యవస్థలను రూపొందిస్తున్నారు.నగరవాసులకు ప్రయోజనాలు, సవాళ్లమూసీ బోటింగ్ ప్రాజెక్టు హైదరాబాద్‌ను పర్యాటక హబ్‌గా మార్చడంతో పాటు, వరదల నివారణ, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.అయితే,20 కి.మీ. పొడవున ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు, పునరావాసం సవాళ్లుగా ఉన్నాయి.ప్రభుత్వం బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ..2 లక్షల పరిహారం అందజేస్తోంది.హైదరాబాద్ పర్యాటక భవిష్యత్తుమూసీ బోటింగ్, సుందరీకరణతో హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు వంటి పర్యాటక కేంద్రాలకు మరో ఆకర్షణ తోడవుతుంది. కొత్వాల్‌గూడ జంక్షన్ వద్ద ఐకానిక్ ల్యాండ్‌మార్క్, గాంధీ సరోవర్ వద్ద గేట్‌వే ఆఫ్ హైదరాబాద్ నిర్మాణాలు నగర ఆకర్షణను మరింత పెంచనున్నాయి.

## నేడు ఢిల్లీలో సీఎం చంద్రబాబు బిజీబిజీ!

>> వివిధ ప్రాజెక్టుల పురోగతిపై చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన కేంద్ర సహాయం మరియు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.పర్యటన ప్రాముఖ్యత ఈ పర్యటన కేవలం ఆర్థిక నిధుల కోసమే కాకుండా,రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలకు కేంద్రం నుంచి మద్దతు కూడగట్టడం కోసం జరుగుతోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిగతంగా కేంద్ర మంత్రులు, అధికారులతో చర్చించడం వల్ల రాష్ట్రానికి లాభం చేకూరుతుందని భావిస్తున్నారు.ఈ భేటీల ఫలితాలు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మరియు అభివృద్ధి ప్రయాణాన్ని ప్రభావితం చేయనున్నాయి.

## ఈ నెల 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

>> ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే ప్రజలకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం త్వరగా స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేస్తుందని ఆసుపత్రుల అసోసియేషన్ మరియు ప్రజలు ఆశిస్తున్నారు. ఈ వివాదం ఎంత త్వరగా పరిష్కారమవుతుందో చూడాలి.

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి

>> ఘటనపై క్యాంపస్ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా విద్యార్థి తల్లికి సమాచారం అందించారు.మరోవైపు,పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.క్యాంపస్‌లో ఆత్మహత్యలు కొత్తవి కావుఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆత్మహత్యలు ఇదే తొలిసారి కాదు.గత కొన్నేళ్లలో కూడా విద్యార్థులు వ్యక్తిగత సమస్యలు, చదువు ఒత్తిడి, ఇతర కారణాలతో ప్రాణాలు తీసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి.గతంలో సంచలన ఘటనలు ఈ విద్యాసంస్థ గతంలోనూ వివాదాలకు కారణమైంది.గత ఏడాది క్యాంపస్ భద్రతా సిబ్బంది తనిఖీలలో ఇద్దరు విద్యార్థుల వద్ద గంజాయి,సిగరెట్ ప్యాకెట్లు బయటపడటం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనలతో పాటు తాజాగా జరిగిన విద్యార్థి ఆత్మహత్య క్యాంపస్ భద్రత, మానసిక ఆరోగ్యంపై మరిన్ని ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## స్వేచ్ఛ కావాలంటే పెళ్ళికి దూరంగా ఉండండి

>> మాత్రం.విడాకులు తీసుకోకుండా ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించాలని కోర్టు దంపతులకు సూచించింది.పిల్లలు విచ్ఛిన్నమైన కుటుంబాన్ని చూడకూడదు" అని న్యాయమూర్తులు తీవ్ర భావోద్వేగంతో పేర్కొన్నారు.విడాకుల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి.. రాజీ పడేందుకు ప్రయత్నించాలని చెప్పారు.

# వీధి కుక్కల కేసు.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్, ఆగస్టు22:** పదిరోజులుగా వీధి కుక్కలపై జరుగుతున్న చర్చపై ఎట్టకేలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవరించింది. దీంతో జంతు ప్రేమికులకు భారీ ఊరట లభించింది. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అవసరమైన టీకాలు ఇవ్వండి: సుప్రీంకోర్టు వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడ నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది.వీధి కుక్కల కేసు.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు వీధి కుక్కల కేసు.తీర్పును సవరించిన సుప్రీంకోర్టు అన్ని కుక్కలకు ఈ నిబంధన వర్తించదు అయితే, ఈ నిబంధన అన్ని కుక్కలకు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. రేబిస్ వ్యాధితో బాధపడుతున్న కుక్కలను, ప్రజలపై తీవ్ర దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి వాటిని వేరు చేయాలని పేర్కొంది. ఇలాంటి ప్రమాదకరమైన కుక్కలకు కూడా రోగనిరోధక టీకాలు వేయాలని, కానీ వాటిని జనావాసాల్లోకి తిరిగి వదలకకుండా ప్రత్యేక ఏర్పాటు చేసిన షెల్టర్లలోనే ఉంచి సంరక్షించాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఈనెల 8వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొంత గందరగోళానికి దారితీయడంతో, తాజా సవరణలతో స్పష్టత నిచ్చింది.తీర్పును పరిశీలించాలని కోరిన పలువురు సెలబ్రిటీలు గతంలో సుప్రీంకోర్టు వీధుల్లో కుక్కలు లేకుండా చూడాలని ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది.దీనిపై రాహుల్ గాంధీతో పాటు పలువురు సినీ,ఇతర ప్రముఖులు సుప్రీంకోర్టు తీర్పును మరోసారి పరిశీలించాలని కోర్టును వేడుకున్నారు.దీన్ని పరిశీలించిన కోర్టు తాజా సవరణలు చేసింది. అలాగే బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కుక్కలను పట్టుకునే బృందం పనిని అడ్డుకునే వారిపై రూ.25,000 జరిమానా, ఒక స్వచ్ఛంద సంస్థకు రూ. రెండు లక్షల జరిమానా విధించాలని కోర్టు ఆదేశించింది.వీధి కుక్కలకు ఆహారం పెడితే ఏం జరుగుతుంది?ప్రజా ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారం పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది.అలాగే కుక్కలను పట్టుకునే బృందాన్ని అడ్డుకుంటే రూ.25,000 జరిమానా,ఒక స్వచ్ఛంద సంస్థపై రూ.2లక్షల జరిమానా విధించవచ్చని పేర్కొంది. పూర్వ తీర్పుతో పోల్చితే మార్పు ఏమిటి?ముందు వీధుల్లో కుక్కలు లేకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వగా,తాజా సవరణలో కుక్కలను తగిన చికిత్సల తర్వాత తిరిగి వదిలే విధానం స్పష్టత పొందిది.

## అసెంబ్లీలో డీకే శివకుమార్ ఆలపించిన ఆర్‌ఎస్ఎస్ గీతం



**బెంగళూరు, ఆగస్టు22:**కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అసెంబ్లీ లో ఆర్‌ఎస్ఎస్ గీతాన్ని ఆలపించడం ఆసక్తికరంగా మారింది.కర్ణాటకకాంగ్రెస్‌లో అధికార మార్పిడి వ్యవహారం కొనసాగుతోన్న విషయం తెలిసిందే.ప్రస్తుతం ముఖ్య మంత్రిగా ఉన్న సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌ను సీఎంగా చూడాలని మెజారిటీ ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారు.ఈ విషయంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది.డీకే చర్యతో బీజేపీ ఎమ్మెల్యేలు ఆశ్చర్యంతో హర్షధ్వానాలు చేశారు.అసెంబ్లీలో డీకే శివకుమార్ ఆలపించిన ఆర్‌ఎస్ఎస్ గీతం–అసెంబ్లీలో డీకే శివకుమార్ ఆలపించిన ఆర్‌ఎస్ఎస్ గీతం చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనపై చర్చ సందర్భంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్..శివకుమార్‌కు ఆర్‌ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు.దీనికి ప్రతిస్పందనగా డీకే ఆర్‌ఎస్ఎస్ గీతం నమస్తే సదా వత్సలే ఆలపించారు.డీకే ఆర్‌ఎస్ఎస్ గీతాన్ని ఆలపించడంతో అక్కడున్న బీజేపీ ఎమ్మెల్యేలంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.గట్టిగా బల్లలు చరిచారు.ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సీఎం కుర్చీ ఇవ్వకుంటే తాను బీజేపీలో చేరుతానని కర్ణాటక కాంగ్రెస్‌కు డీకే హింట్ ఇచ్చారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.మరోవైపు డీకేశివకుమార్ ఆర్‌ఎస్ఎస్ పాటను ఆలపించడంతో అసెంబ్లీలో గందరగోళం, వాగ్వాదం నెలకొంది.

# నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీరాజ్ పనుల జాతర మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి,ఉపాధి కల్పన,పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా పనుల జాతర2025 శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని–మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం మండలంలోని పుట్టల భూపతి గ్రామంలో పనుల జాతరను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిడాక్టర్ దనసరిఅనసూయ సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధి బాటలో ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ.పలు కార్యక్రమాలు అమలు చేయనున్నారు.ఎమ్మెల్యేలంతా ఈ పనుల జాతరలో పాలుపంచుకోవాలి"అని మంత్రి సీతక్క ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు ప్రత్యేక లేఖలు రాసి,తమ తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సచివాలయం వేదికగా పనుల జాతర పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క పనుల జాతర లో భాగంగా చేపట్టే పనుల వివరాలను వెల్లడించారు. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు అమలు చేయనున్నారు. పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, చెక్ డ్యాములు, ఊటకుంటలు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, గ్రామీణ రహదారులు, కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి పనులను చేపడతారు.నిజమైన అభివృద్ధి ఈ పనుల జాతరలో రూ.2,199 కోట్లతో 1,01,589 పనులను చేపట్టనున్నారు.మార్చ్ 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. గతేడాది నవంబర్లో రూ.4,529 కోట్లతో నిర్వహించిన పనుల జాతర2024 విజయవంతం అయినట్లుగానే ఈ దఫా పనుల జాతరను విజయవంతం చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ పనుల జాతర పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, జల సంరక్షణ,వ్యవసాయ అభివృద్ధి,జీవన ప్రమాణాల పెరుగుదలకూ దోహదం చేస్తుంది.పల్లెల్లో నిజమైన అభివృద్ధి పండుగ జరగనుంది" అని మంత్రి సీతక్కస్పష్టం చేశారు.మంత్రిసీతక్క ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల జాబితాను జిల్లా అధికారులు సిద్ధం చేశారు.పనుల జాతరలో భాగంగా ప్రతి గ్రామంలో ఇప్పటికే పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు,కొత్త పనులకు శంకుస్థాపన జరగనుంది.దీంతో మరోసారి పల్లెల్లో అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొననుంది.

## కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం ఉండాలి వీరభద్రస్వామి




**బల్లికురవ(ప్రకాశం)ఆగస్టు22:** గ్రానైట్ గనులలో పని చేసే ఉద్యోగులు, యజమానుల ప్రయోజనాల కోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గర్ యోజన కార్యక్రమం స్థానిక వీటీసీ భవనంలో జరిగింది. గ్రానైట్ గనుల యాజమాన్య ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రానైట్ గనుల్లో పని చేసే కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం ఉండాలని, రాష్ట్ర పీఎఫ్ కమీషనర్ వీరభద్ర స్వామి అన్నారు.కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి ఇటీవల సత్య కృష్ణ గ్రానైట్ గని లో పరాయి రాష్ట్రం కార్మికులు మృత్యువాత పడిన నేపథ్యంలో సంబంధిత అధికార యంత్రాంగంలో కదలిక ఆరంభమైంది. గ్రానైట్ గని నిర్వహించే సమయంలో కార్మికులు ఎంత మంది ఉంటే ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి, అందువల్ల యాజమాన్యాలకు, కార్మిక కుటుంబాలకు వనగూరే అదనపు ప్రయోజనాలను వివరిస్తూ ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ పథకం కింద భారత ప్రభుత్వం ఉద్యోగులకు, యాజమానులకు ప్రయోజనాలను నిర్దిష్ట కాలానికి చెల్లిస్తుందని తద్వారా యజమానులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ పథకం ఈ ఏడాది ఆగష్టుఒకటి నుండి2029జులై31 వరకు వర్తిస్తుందన్నారు. యాజమాన్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ తానయ్య సెల్వాక్త,ఒంగోలు అసిస్టెంట్ ప్రావిడెంట్ కమీషనర్ పి.గోపాల్‌సింగ్,గ్రానైట్ గనులయాజమాన్య ప్రతినిధి పత్తిపాటిసురేష్,వివరాలను వెల్లడించగా ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్టర్ పఠాన్,వెంకన్నబాబు,యజమానులు పాల్గొన్నారు.



## సర్కార్ దృష్టికి గిరిజన రైతుల సమస్యలు: ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు22:** రాష్ట్రంలోని గిరిజన రైతుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చారు. ఇందుకు గాను గిరిజన రైతు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైదరా బాద్లోని తమ కార్యాలయంలో గిరిజన రైతులు సాగు సమస్యలపై సమావేశం జరిగింది.ఆర్డీఎస్‌ఆర్ రికార్డును రెవెన్యూ రికార్డును అనుసంధానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ గెట్టు సమస్యలు ఉన్నచోట రీసర్వే వెంటనే జరగాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ హక్కుల చట్టంలో పేర్కొన్న విధంగా ఆర్డీఎస్‌ఆర్ రికా ర్డును రెవెన్యూ రికార్డును అనుసంధానం చేయడం ద్వారా చాలా వరకు గిరిజన రైతులా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. భూ భారతి చట్టాన్ని గిరిజన ప్రాంతంలో అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బ్యాంకర్లు కూడా అటవీహక్కుల రికార్డు ఆధా రంగా రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫారెస్టు సెటిల్మెంట్ ప్రక్రియ త్వరతిగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులతో పాటు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఫారెస్ట్ డీసీఎఫ్ రాజారమణ రెడ్డి, సీసీఎస్‌ఏ, ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ తదితర అధికారులు హాజరయ్యారు.

## కాళేశ్వరం రిపోర్టుపై విచారణ వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఒకటి.ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణల మధ్య, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పీసీ ఘోష్ కమిషన్‌కి అప్పగించిన విషయం తెలిసిందే. తాజాగా కమిషన్ రూపొందించిన రిపోర్టుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఈ కేసును గురువారం తెలంగాణ హైకోర్టు విచారించింది. విచారణలో పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో ఉంచబడిందని వాదనలు వినిపించగా, హైకోర్టు ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రిపోర్టు ఎక్కడైనా పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాల్సిందిగా హైకోర్టు ఆదేశించింది. ఈ రిపోర్టును అసెంబ్లీకి సమర్పించక ముందే బయటకు రావడం సరైంది కాదని వ్యాఖ్యానించింది.మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదని అలాగే, అసెంబ్లీలో చర్చలు పూర్తయ్యాక మాత్రమే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం ప్రభుత్వానికి మూడు వారాల గడువులోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.కేసు విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కాళేశ్వరం రిపోర్టుపై విచారణ వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, రాబోయే నాలుగు వారాల తర్వాత ఈ కేసుపై మరలా విచారణ జరపాలని నిర్ణయించింది.

## లొంగిపోయిన ఇద్దరు సీనియర్ మావోయిస్టులు



**హైదరాబాద్ (మన్సూరాబాద్), ఆగస్టు22:**ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులురాచకొండ సీపీ సుధీర్‌బాబు ముందులొంగి పోయారు.మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యుడు సుధాకర్ భార్య సీనియర్ స్టేట్‌కమిటీ సభ్యురాలు సునీత (62), ఏరియా కమిటీ సభ్యుడు చెన్నూరి హరీష్(35) అలియాస్ రామన్న అలియాస్ కాకరాల శ్రీను, లు గురువారం లొంగిపోయారు.ఈ వివరాలను రాచకొండ సిపి సుధీర్‌బాబు గురువారం ఎల్బీనగర్ లోని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాకరాల సునీత అలియాస్ బద్రి తండ్రి ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు సిపి తెలిపారు.వరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వీరి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారన్నారు.1986 జనవరిలో ఆమె సిపిఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ వైపు పూర్తిగా ఆకర్షితురాలై అజ్ఞాతంలోకి వెళ్లిపోయిందని చెప్పారు. 1986 నుండి 1990 వరకు విజయవాడ పట్టణంలో సిపిఐ (ఎంఎల్) పిడబ్ల్యూ సెంట్రల్ ఆర్గనైజర్ (సిఓ)గా పనిచేసిందని అన్నారు.నల్లమలలో ఉన్న సమయంలో వెలిగొండ విజయవాడలో సీఓగా పనిచేస్తున్న సమయంలో ఆమెకు టిఎల్ఎన్ చలం అలియాస్ గౌతమ్ సుధాకర్ తో పరిచయం ఏర్పడిందని వారి పరిచయం ప్రేమగా మారింది. ఆగస్టు 1986లో వారిద్దరూ వివాహం చేసుకున్నారు. 1990 నుంచి 1992 వరకు ఆమె గుంటూరు పట్టణంలో సెంట్రల్ ఆర్గనైజర్ (సిఓ)గా పనిచేశారు. 1992లో,ఆమె నల్లమల అడవిలోకి వెళ్లి, అక్కడ ఫారెస్ట్ డివిజనల్ కమిటీలో పనిచేసిందని తెలిపారు. నల్లమల లో ఉన్న సమయంలో వెలిగొండ, భైరవకోన ఎన్ కౌంటర్లలో పాల్గొన్నదని 2001 వరకు నల్లమలలో పనిచేసిందన్నారు. 2001లో ఆమెకు డివిజనల్ కమిటీ సభ్యురాలుగా పదోన్నతి లభించిందని చెప్పారు. 2001లో ఆమె భర్త టిఎల్ఎన్ చలం తో కలిసి ఆంధ్రాఒడిశా సరిహద్దు ప్రాంతానికి బదిలీ చేయబడిందని చెప్పారు. అక్కడ ఆమె 2006 వరకు పనిచేసి ఏఓబి లో పనిచేసిన పదవీకాలంలో పూజారి గూడ ఎన్కౌంటర్లో పాల్గొందన్నారు.అన్నపురం నేషనల్ పార్క్ ఎన్కౌంటర్లో 2006లో ఆమె భర్త టిఎల్ఎన్ చలంతో పాటు, ఆమెను దండకారణ్యం (డికె) కు బదిలీ చేశారు. దండకారణ్యం కార్యకర్తలలో సైద్ధాంతిక, రాజకీయ అవగాహన లేకపోవడంతో కేడర్ లో సైద్ధాంతిక, రాజకీయ అవగాహనను బలోపేతం చేయడానికి కేంద్ర కమిటీ ప్రత్యేకంగా సునీత చలంను డికె కు నియమించిందని తెలిపారు. 2014లో ఆమె కుతుల్ ఎన్కౌంటర్లో పాల్గొందని చెప్పారు. 2025 జూన్ 5న,ఆమె తన భర్తతో కలిసి అన్నపురం నేషనల్ పార్క్ ఎన్కౌంటర్లో పాల్గొన్నదని చెప్పారు. ఈఓపిలో ఆమె భర్త టిఎల్ఎన్ చలం చనిపోయాడని తెలిపారు. 2006 నుంచి ఇప్పటివరకు ఆమె తన భర్తతో కలి గణనీయంగా రీజినల్ పొలిటికల్ స్కూల్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యురాలిగా పనిచేసిందన్నారు. మావోయి పార్టీ రూపొందించడ మేధావిగా, ఆమె పలు వ్యా చెప్పారు. ఇదే కాకుండా అనేక పత్రాలను తయాడా చేయడంలో, క్రాంతి వంటి పార్టీ పత్రికలను ప్రచురించడంలో, ముఖ్యమైన పాత్ర పోషించిందని 40 సంత్సరాల పాటు మావోయిస్టు పార్టీలో వివిధ విభాగాలలో పనిచేశారని చెప్పారు. కాగా వారిపై ఉన్న రివార్డ్స్ వారికి అందజేస్తామని సీపీ తెలిపారు.

## అమెరికాలో తీవ్ర భూకంపం

### అంటార్కిటికా మంచు ఫలకాల్లో భారీ చీలిక




**వాషింగ్టన్, ఆగస్టు22:** దక్షిణ అమెరికాలో భారీ భూకంపం సంభవించింది.దీని ప్రభావం అంటార్కిటికాపై తీవ్రంగా పడింది. అక్కడి మంచు ఫలకాలు కదలిపోయాయి.డ్రెక్ ప్యానెజ్అల్లకల్లోలానికి గురైంది.ఈ భూకంపంవల్ల దక్షిణ అమెరికాలోని చిలీలోపలు నివాసాలు దెబ్బతిన్నట్లు సమాచారం.సునామీ ముప్పు కూడా ఎక్కువే దక్షిణ అమెరికా అంటార్కిటికా మధ్యచిలీసమీపంలో ఈతెల్లవవారు జామున 2.16 నిమిషాలకు భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్స ర్వే తెలిపింది.అర్జెంటినా సదరన్ సిటీ ఉషుయ్‌కు దక్షిణ దిశగా 700 కిలోమీటర్ల దూరంలో గల ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించింది.డ్రేక్ పాసేజ్ సుమారు 800 నుంచి 1,000 కిలోమీటర్ల వెడల్పు ఉన్న సముద్రమార్గం.చిలీలోని కేప్‌హార్న్, అంటార్కిటికా సమీపంలోని సౌత్‌షెట్లాండ్ దీవుల మధ్య ఉంటుంది.ఈ సీ రూట్..నైరుతి అట్లాంటిక్ మహాసముద్రంతో ఆగ్నేయ పసిఫిక్ మహా సముద్రాన్ని కలుపుతుంది.అంటార్కిటికా వెళ్లడానికి ఇదే ప్రధాన మసుద్ర మార్గం.ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన అంటార్కిటికా సమీపంలోని సౌత్ షెట్లాండ్ దీవుల మధ్య ఉంటుంది.ఈ సీ రూట్ నైరుతి అట్లాంటిక్మ హాసముద్రంతో ఆగ్నేయ పసిఫిక్ మహాసముద్రాన్ని కలుపుతుంది.అంటార్కిటికా వెళ్లడానికి ఇదే ప్రధాన సముద్ర మార్గం.ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన అంటార్కిటిక్ సర్కమ్ పోలార్ కరెంట ఇక్కడి నుంచే ప్రవహిస్తుంది. భౌగోళికంగా డ్రేక్ పాసేజ్ వాతావరణ మార్పులునియంత్రణ, సముద్ర జీవ వైవిధ్యానికి అత్యంత కీలకమైనదిగా శాస్త్రవేత్తలు భావిస్తుంటారు.ప్రమాదకరంగా భావిస్తున్న అమెరికాఉదయం7.5 తీవ్రతతో భూమి కంపించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భూకంప కేంద్రం ఈ డ్రేక్ పాసేజ్ సముద్రతీరం పరిధిలో ఉండటం మరింత ప్రమాదకరమని భావిస్తున్నారు.దక్షిణ అమెరికా అంటార్కిటికా టోక్టోనిక్‌ప్లేట్ల పరస్పరం సంఘర్షణ కారణంగానే ఈడ్రేక్‌పాసేజ్ ఏర్పడినట్లు సైంటిస్టులు వెల్లడించారు.ఇటీవల కాలంలో ప్రపంచంలోని పలు దేశాలు తరచూ వరుస భూకంపాలుసంభవిస్తున్నాయి.ప్రకృతిలో వస్తున్న మార్పులే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు అంటున్నారు.పెరుగుతున్న వాతావరణ కాలుష్యంతో పాటువేగంగా పెరుగుతున్న భూతాపం,పెరుగుతున్న జనాభా అవసరాల కోసం విచ్చలవిడిగా భూమి తవ్వకాలతో కూడా ఈ భూకంపాలు సంభవిస్తున్నాయి.క్రికెట్‌అభిమానులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి,ఇతర క్రికెట్ సంస్థలు ఆయనఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి.






## పీజీ కోర్సులకు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణలో పీజీకోర్సులో ప్రవేశాలకోసం 2025నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహనతెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, మహిళా యూనివర్సిటీలు మరియు జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో పీజీసీట్లకోసం ఈపరీక్షనిర్వహించనున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు జూన్ 18 నుంచి జులై 17 వరకు చేయాలి. పరీక్ష ఆగస్టు మొదటి వారంలో దితీగి మోడ్‌లో జరగనుంది. ఈసారి కొత్తగా4,000 సీట్లు పెంచబడ్డాయి. అర్హత ప్రకారం డిగ్రీలో కనీసం 40మార్కులుఉండాలి. ఫీజు: ఓసీ/బీసీకి రూ.800, ఎస్సీ/ఎస్టీ/ పీహెచ్‌కి రూ.600, అదనపు సబ్జెక్టులకు రూ.450చెల్లించాలి.

## దుర్గమ్మ ఆలయంలో నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**హైదరాబాద్, ఆగస్టు22:**ఎర్రమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు ఆగస్టు 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 9 వరకురు. 1500 రుసుముతో ఆర్జిత సేవగా, ఉదయం10నుండి 11.30 గంటల వరకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఆర్జిత సేవగా పాల్గొనటానికి ఒక్కటి కెట్పై ఒక్కరికి మాత్రమే అనుమతివుంటుందన్నారు. వారికి వ్రతం అనంతరం రు.300 క్యూలైన్ దర్శనం, ఉచిత వ్రతంలో పాల్గొన్న వారికిరు. 100 క్యూలైన్ ద్వారా దర్శనంవుంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అనుమతి వుంటుందన్నారు. ఈ రెండు బ్యాచ్ల వ్రతాల్లో పాల్గొన్నవారికి కుంకుమ, జాకెట్‌ముక్క, శ్రీఅమ్మ వారిప్రసాదం, కంకణం అందిస్తామన్నారు. -దుర్గమ్మవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం దుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహించేనిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని గురువారం గుంటూరుకు చెందిన తిరుమల శెట్టి భార్గవతేజ, సాయిచరిత దంపతులు, వారి కుటుంబసభ్యులు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## సహస్ర హత్య కేసులో వీడిన మిస్టరీ..



**హైదరాబాద్, ఆగస్టు22:**హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లి లో జరిగిన బాలిక హత్య కేసు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పాఠశాలకు వెళ్లే ఒక చిన్నారి బాలికను దారుణంగా హత్య చేసిన ఘటనపై పోలీసుల దర్యాప్తు వేగవంతమైంది. చివరికి పోలీసులు మిస్టరీని ఛేదించి నిజాలను వెలుగులోకి తెచ్చారు. ఆడపిల్లలకు బయటే కాదు ఇంట్లో ఉన్నా వారికి భద్రత లేదు. పిల్లలు ఇంట్లో ఉంటే చాలు వారు జాగ్రత్తగా ఉంటారు అని అనుకునే రోజులు కావు ఇప్పుడు. ఈ కేసులో నిందితుడిగా గుర్తించబడినవాడు పదో తరగతి చదువుతున్న సాయి. ప్రేమ పేరుతో ఈ దారుణం జరగడం అందరినీ షాక్‌కు గురి చేసింది. ప్రేమోన్మాది సాయి పనిగా తేల్చిన పోలీసులు పోలీసుల విచారణలో తేలిన వివరాల ప్రకారం, ప్రేమను ఒప్పుకోలేదని పదో తరగతి కుర్రాడు సాయి బాలికను అత్యంత దారుణంగా హత్య చేసినట్లు గుర్తించారు. సహస్ర మర్డర్ జరిగిన రోజు సాయిని అక్కడ సంచరించినట్లు స్థానికులు పోలీసులు తెలిపారు. దీంతో ఈ ఇన్ఫర్మేషన్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు.. మర్డర్ మిస్టరీని ఛేధించారు. స్థానికులు చెప్పిన సమాచారంతో కేసును ఛేధించిన పోలీసులు. పోలీసుల విచారణలో తొలుత సాయి పొంతనలేని సమాధానాలు చెప్పాడు. క్రికెట్ ఆడేందుకు సహస్ర తమ్ముడి కోసమే ఇంటికి వచ్చినట్టు పోలీసులను మాయ చేయాలని చూశాడు. కానీ పోలీసులు తమదైన స్టైల్లో విచారించడంతో.. నేరాన్ని అంగీకరించాడు.

# ఎమోషనల్ గా తండ్రికి విషెస్ చెప్పిన రామ్ చరణ్..ట్వీట్ వైరల్



**టాలీవుడ్, ఆగస్టు22:** మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రపంచం మొత్తం శుభాకాంక్షలతో హోరెత్తింది. అయితే, ఈ సందర్భంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేసిన పోస్ట్ మాత్రం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తన తండ్రిపై ఉన్న అపారమైన ప్రేమ, గౌరవాన్ని ప్రతిబింబిస్తూ ఆయన సోషల్ మీడియాలో భావోద్వేగపూర్వకంగా స్పందించారు. పుట్టినరోజు మాత్రమే కాదు. ఒక వేడుక"నాన్నా, ఇది కేవలం మీ పుట్టినరోజు కాదు. మీరు ఎంత గొప్ప వ్యక్తి అన్నదానికి ఒక వేడుక" అంటూ రామ్ చరణ్ తన సందేశాన్ని ఆరంభించారు. చిరంజీవి తన జీవితంలో తండ్రిగానే కాకుండా, ఒక హీరోగా, మార్గదర్శిగా, స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. జీవితంలో తాను సాధించిన విజయాలు, తనకు ఉన్న విలువలు అన్నీ తండ్రి నుంచే వచ్చినవని రామ్ చరణ్ గుర్తుచేశారు. మీ మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నాను" అని ఆయన పేర్కొన్నారు. 70లో కూడా యవ్వన స్ఫూర్తి" చిరంజీవి వయసు ప్రస్తావన చేస్తూ, 70 సంవత్సరాల వయసులో కూడా మీరు మనసులో యవ్వనంగా, మరింత స్ఫూర్తిదాయకంగా ఉన్నారు అనిచరణ్ ప్రశంసించారు. ఆయన ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, మరెన్నో అందమైన సంవత్సరాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అత్యుత్తమ తండ్రిగా చిరంజీవి ఎవరైనా కోరుకునే అత్యుత్తమ తండ్రి మీరు. దానికి నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని"అంటూ రామ్ చరణ్ తన సందేశాన్ని ముగించారు. కొడుకుతో తండ్రి బంధాన్ని ప్రతిబింబించే ఈ ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానులను హత్తుకుంటోంది.

# కొత్త సెలక్టర్ల కోసం బీసీసీఐ ఆహ్వానం

**న్యూఢిల్లీ, ఆగస్టు22:**భారత క్రికెట్‌లో మరోసారి పెద్ద మార్పులకు దారితీసే విధంగా బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ)కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ స్థాయి క్రికెట్ సెలక్షన్ కమిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అధికారికంగా ప్రకటించింది. శుక్రవారం బీసీసీఐ నుంచి వచ్చిన ప్రకటనలో సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీతో పాటు మహిళల, జూనియర్ సెలక్షన్ కమిటీలలో కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం అజిత్ అగార్కర్ నేతృత్వంలో కొనసాగుతున్న సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీలో రెండు ఖాళీలు త్వరలోనే ఏర్పడనున్నాయి. అగార్కర్‌తో పాటు ఎస్‌ఎస్‌దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్. శరత్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. పెద్ద టోర్నమెంట్లలో అయితే కాంట్రాక్టులు వార్షిక ప్రాతిపదికన పునరుద్ధరించబడటం వలన ఎవరెవరు కొనసాగుతారు, ఎవరికి బదులుగా కొత్తవారు వస్తారన్న దానిపై ఆసక్తికర చర్చ మొదలైంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, త్వరలోనే ఈ అంశంపై పూర్తి స్పష్టత ఇవ్వనున్నారు. ఈ కమిటీ ఇటీవలే ఆసియా కప్ 2025) కోసం భారత జట్టును ఎంపిక చేసింది. పెద్ద టోర్నమెంట్లలో జట్టును సరిగ్గా సమన్వయం చేయడం, టాలెంట్ ఉన్న ఆటగాళ్లకు అవకాశమివ్వడం వంటి ముఖ్యమైన నిర్ణయాలు వీరి చేతిలోనే ఉంటాయి. అందుకే ఈ ఖాళీలు భర్తీ కావడం ఎంతో ప్రాధాన్యమైంది. సెలక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హత ప్రమాణాలలో ఎలాంటి మార్పులు చేయలేదు. నీతూ డేవిడ్ నేతృత్వంలోని మహిళల జాతీయ




సెలక్షన్ కమిటీ కనీసం ఏడు టెస్టు మ్యాచ్‌లు లేదా 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండాలి. లేదా 10 వన్డే ఇంటర్నేషనల్స్ లేదా 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మరోవైపు, నీతూ డేవిడ్ నేతృత్వంలోని మహిళల జాతీయ సెలక్షన్ కమిటీలో ఏకంగా నాలుగు స్థానాల భర్తీకి బీసీసీఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. అండర్22 స్థాయి వరకు జట్లను ఎంపిక చేసే జూనియర్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో కూడా ఒక సభ్యుడి స్థానం ఖాళీగా ఉంది. ఇది చీఫ్ సెలక్టర్ పదవి అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 10వ తేదీలోగా సమర్పించాలని బోర్డు సూచించింది.

# దేవాలయాల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది హవా.. పట్టించుకోని అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు22:** దేవాదాయ శాఖ పరిధిలోని పలుపెద్దదేవాలయాల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అంగడి సరుకుగా మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. రేటు పెట్టి అమ్మేసుకుంటున్నారని, ఆయా దేవాలయాలకు ఔట్సోర్సింగ్ సిబ్బందిని సరఫరా చేసే ఏజెన్సీల ప్రతినిధులు ఇష్టారీతిన వ్యవహరిన్నారని భక్తులు విమర్శిస్తున్నారు. శానిటేషన్, ప్రసాదాల తయారీ, ప్రసాద విక్రయ కౌంటర్లు, గోశాలల నిర్వహణ, పర్యవేక్షణ. ఇలా పలు రకాల పనుల కోసం ఖ ఔట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని తీసుకుంటుండగా ఆ బాధ్యతను నిర్వహించకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా టెండర్ పద్ధతిలో మ్యాన్పవర్ సప్లయింగ్ సంస్థలకు కట్టబెట్టి చేతులు దులుపుకొంటోందనే ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీలు సిబ్బందిని నియమించే విషయంపై అధికారులు దృష్టి సారించకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా తయారైందని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రసాదాల తయారీ పోస్టు అయితే దేవాలయాల వారీగా ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు ఆయా ఏజెన్సీలు కొందరు ప్రతినిధులను నియమిస్తుండగా ఆ ప్రతినిధులు కూడా ఔట్ సోర్సింగ్ ఖాతాలోనే నియ మితులవుతూ నెలవారీ జీతాన్ని పొందుతున్నారు. కానీ, వారిలో చాలామంది అసలు చెందా మాత్రం పోస్టులను బేరానికి పెట్టి డబ్బులు వసూలు చేయటమే ప్రసాద తయారీ, కౌంటర్ పోస్టు కావాలంటే 2.25 లక్షలు, ప్రసాదాల తయారీ పోస్టు అయితే రూ.2 లక్షలు, శానిటేషన్ విభాగం లో అయితే రూ.1.80 లక్షలు ఈ విధంగా ధరల పట్టికను ఏర్పాటు చేసుకుని వసూళ్ళకు దిగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆ మొత్తం చెల్లించేందుకు సిద్ధమైన వారినిమాట్లాడి ఉద్యోగాలు కేటాయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అదంతా ఏజెన్సీలకు సంబంధించిన వ్యవహారం కావడంతో దేవాదాయశాఖ అధికారులు పట్టిచుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దేవాదాయశాఖలో నియమకాలు ఇటీవల కొన్ని దేవాలయాలకు సంబంధించిన ఏజెన్సీ ప్రతినిధులు, నిరుద్యోగుల మధ్య సాగిన ఫోన్కాల్ రికార్డులు వెలుగులోకి రావడంతో దీని పెద్ద దుమారం రేగింది. పెద్ద దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో అక్కడ సేవలను విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో సిబ్బంది అవసరం పెరుగుతోంది. ప్రస్తుతం దేవాదాయశాఖలో నియమకాలు లేకపోవడంతో అవసరమైన సిబ్బందిని అవుట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకుంటున్నారు. దాంతో అన్ని



దేవాలయాల్లో వీరి సంఖ్య భారీగా పెరిగింది. దేవాలయాల్లో ప్రసాదాల అమ్మకాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటోంది. దర్శనం అనంతరం ప్రసాదం స్వీకరించడం తప్పని సరని భక్తులు భావిస్తున్నారు. తినే పదార్థాలు కావడంతో ప్రసాదాల తయారీలో పరిశుభ్రత చర్యలు అత్యవసరం, కానీ, ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకంలో నిర్వాహకులు దీనిని పట్టించుకోవటంతో శానిటేషన్ విధుల్లో ఉండేసిబ్బందిని ప్రసాదాల తయారీకి పురమాయిస్తున్నారు. ప్రసాదాల తయారీ ప్రసాదాల తయారీ సమయంలో తలపై క్యాప్ (జుట్టు రాలిపడకుండా)చేతులకు గ్లోవ్స్ ధరించటంతోపాటు చేతి గోళ్లు పెరిగి ఉండకూడదని, రోజూ పరిశుభ్రమైన ధరించాలనే నిబంధన లుంటాయి. కానీ, సిబ్బందిని సర్దుబాటు చేసే క్రమంలో గోశాలల్లో పేడ ఎత్తే విధుల్లో ఉండేవారిని ప్రసాదాల తయారీకి మారుస్తున్నారు. వారి చేతి గోళ్లలో పేడ ఇరుక్కొని ఉంటె ప్రసాదం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుందని భక్తులు ఆమె దన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ విధుల్లో ఉండే వారినా ప్రసాదాల తయారీ, ప్రసాదాల కౌంటర్లకు ఎలా మారుస్తారని ప్రశ్నిస్తున్నారు. విధుల్లోకి ఎంపిక చేసే వారికి సంబంధించి ఆయా ప్రాంతాల్లో కచ్చితంగా విచారణ జరపాలన్న నిబంధన ఆపహాస్యమవుతోంది. ఆ వ్యక్తి ఎలాంటి వాడో వాకబు చేయ కుండానే దేవాలయాల్లో కీలక బాధ్యత అప్పగిస్తున్నారని. ఈనేపథ్యంలో అన్యమతస్తులు కూడా దేవాలయ విధుల్లో వస్తున్నారని, ఇది భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితికి వెళుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

# జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి .. ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఆగస్టు22:** బీహార్‌లోని గయాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కొంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి .ప్రధాని మోదీజైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి ప్రధాని మోదీ ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు. ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



## వినాయక చవితి.. గణనాథులు రెడీ!

**హైదరాబాద్, ఆగస్టు22:** వినాయక చవితి సమీపిస్తున్న తరుణంలో గణనాథుల విగ్రహాల తయారీ పనులు తుది దశకు చేరుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ గణేశుడు ఇప్పటికే ఆకట్టుకునే రూపాన్ని సంతరించుకున్నాడు. కళాకారులు విగ్రహానికి రంగులద్దే పనిలో నిమగ్నమయ్యారు. ఈ అద్భుతమైన విగ్రహాన్ని పూర్తి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈసారి ఖైరతాబాద్ గణపతిని చూడటానికి భక్తులు ఇప్పటికే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ విగ్రహాలు, వినూత్న విగ్రహాలు ఖైరతాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ భారీ గణపతులు సిద్ధమవుతున్నాయి. నాగోల్‌లో 63 అడుగుల ఎత్తైన మట్టి గణపతిని తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూమట్టితో రూపొందిస్తున్న ఈవిగ్రహం ప్రత్యేకఆకర్షణగా నిలవనుంది. వరంగల్‌లో 45 అడుగుల విఘ్నేశ్వరుడి విగ్రహం కూడా దాదాపుగా సిద్ధమైంది. మరోవైపు, విశాఖపట్నంలోని గాజువాకలో వినూత్నంగా రూపొందిస్తున్న విగ్రహాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లక్ష చీరలు, కోటి శివలింగాలతో తయారు చేస్తున్న ఈ విగ్రహాలు పండుగకు కొత్త కళను తీసుకువస్తున్నాయి. పండుగ శోభకు సన్నాహాలు గణనాథుల తయారీ చివరి దశకు చేరుకోవడంతో తెలుగు రాష్ట్రాల్లో పండుగ సందడి ప్రారంభమైంది. ప్రతి ఏటా వినాయక చవితిని ఘనంగా నిర్వహించే తెలుగు ప్రజలు, ఈసారి కూడా భారీగా సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇళ్ళ వద్ద, వీధుల్లో, పండాల్స్‌లో వినాయకుడి ప్రతిమలను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది మట్టి విగ్రహాల వాడకంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. కళాకారుల సృజనాత్మకత, భక్తుల ఉత్సాహం ఈపండుగకు మరింత శోభను తీసుకువస్తున్నాయి.

# కేంద్రంలో కొత్త బిల్లులపై నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి ఎద్దేవా

**టాలీవుడ్, ఆగస్టు22:** సినీనటుడు, సామాజికకార్యకర్త ప్రకాశ్‌రాజ్ తరచూతన దైనశైలిలో ట్వీట్లుచేస్తూ చర్చనీయాంశమవుతుంటారు. తాజాగా ఆయన చేసిన ఒకవ్యాఖ్య, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జస్ట్ ఆస్కింగ్ అనే ట్యాగ్‌లైన్‌తో పెట్టిన ఈట్వీట్, రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తావిస్తోంది. మహాప్రభూ ఓ చిలిపి సందేహం"తన ట్వీట్‌ను ప్రారంభిస్తూ ప్రకాశ్‌రాజ్, మహాప్రభూ, ఓచిలిపి సందేహం" అంటూ వ్యాఖ్యానించారు. కేంద్రం ప్రవేశపెట్టబోయే కొత్త బిల్లును ఉద్దేశిస్తూ, దాని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందా అనే ప్రశ్నను లేవనెత్తారు. మీ మాట వినని మాజీ లేదా ప్రస్తుతముఖ్యమంత్రిని అరెస్టు చేసి, మీకు నచ్చిన ఉప ముఖ్యమంత్రిని కుర్చీలో కూర్చోబెట్టే యోజన ఏదైనాఉందా?అని ఆయన నిలదీశారు. ప్రకాశ్ రాజ్ తన ట్వీట్‌లో ఎక్కడా రాష్ట్రం పేరుగానీ, వ్యక్తుల పేర్లుగానీప్రస్తావించలేదు. కానీమాజీసీఎం, ప్రస్తుతసీఎం'డిప్యూటీ సీఎం"అనే పదజాలం వాడటంతో ఆయనవ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులను



సూచిస్తున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ట్వీట్‌తో ఆయన కేంద్రంలోనిఎన్డీయే ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారని స్పష్టమవుతోంది. ఏపీ రాజకీయ సమీకరణాలపై దృష్టి ఈ ట్వీట్ వెలువడిన వెంటనే రాజకీయ విశ్లేషకులు, నెటిజన్లు దీనిని ఏపీ సన్నివేశానికి అన్వయిస్తున్నారు. మాజీ సీఎంజగన్, ప్రస్తుత సీఎంచంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లను పరోక్షంగా ఉద్దేశించారని చాలామంది అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రకాశ్‌రాజ్ ట్వీట్ ఏపీలో వేడెక్కుతున్న రాజకీయ చర్చలకు మరింత ఊపిరి పోసింది.

# రాంచందర్ రావు అరెస్టు పై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్టు చేయడంపై పార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనే ప్రయత్నంలో ఉన్న ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోవడం వివాదాస్పదమైంది. ఈ ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్‌ఎస్ బాటలోనే"-బండి సంజయ్ అరెస్టులపై స్పందించిన బండి సంజయ్, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గతంలో బీఆర్‌ఎస్ అనుసరించిన నిరంకుశ పద్ధతులనే కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రజలకు మేలు చేసే పనులు చేయకుండా, అరెస్టుల ద్వారా వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. రాంచందర్ రావుతో పాటు పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్ మండిపాటు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కూడా ఈ అరెస్టులను తీవ్రంగా విమర్శించారు. బీజేపీ నాయకులను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి అవసరం సమస్యల పరిష్కారం కానీ, నిరంకుశ అరెస్టులు కాదని స్పష్టం చేశారు. ఈ తరహా పాలన కొనసాగితే, ప్రజలు రోడ్డున పడతారని హెచ్చరించారు. సచివాలయ ముట్టడికి పిలుపు-ఉద్రిక్తతలు జీహెచ్‌ఎంసీలో పెరిగిపోతున్న సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకుల అరెస్టులు జరిగాయి. ముఖ్యంగా మొయినాబాద్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలుంటాయి

**హైదరాబాద్, ఆగస్టు22:**త్వరలో జరగబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలు ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు. తెలుగు ఎంపిలంతా ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికే మద్దతు ఇవ్వాలని విజప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎంపి మల్లు రవి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో విలేఖరులతో మాట్లాడారు. తెలుగు ఎంపిలు కృషి చేయాలని కోరారు. సుదర్శన్ రెడ్డికి ఏ పార్టీలో సభ్యత్వం లేదు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన గెలుపు కోసం తెలుగు ఎంపిలంతా కృషి చేయాలి. సుదర్శన్ రెడ్డి త్వరలోనే పలు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. తనకు మద్దతు ఇవ్వాలని వివిధ పార్టీలను, ఎంపిలను కోరతారు. ఈ ఎన్నికల్లో విప్ ఉండదు. కాబట్టి ఎంపీలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ అవకాశాన్ని సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం వినియోగించు కుంటారని ఆశిస్తున్నామని అని మల్లు వివరించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి త్వరలో ఉత్త రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్తారు. సుదర్శన్ రెడ్డికి అన్ని పార్టీల మద్దతు కావాలి, కేంద్రంపై తెలంగాణ ఎంపీల లేఖలుఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలుంటాయి ఎంపి మల్లు రవి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఊహించని ఫలితాలుంటాయి-ఎంపి మల్లు రవి యూపీలో అఖిలేష్ యాదవ్, బెంగాల్లో మమతా బెనర్జీ, తమిళనాడులో స్టాలిన్ మద్దతు కోరతారు. అలాగే ఇండియా కూటమి ఎంపీల మద్దతు కోరతారు. తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ నేను కూడా సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ఎంపీల మద్దతు కోరతానని మల్లు రవి స్పష్టం చేశారు. చంద్రబాబు కృతజ్ఞత



చూపాలి:ఎన్టీఆర్, చంద్రబాబు మధ్య పార్టీ గుర్తు కోసం కేసు నడిచిన సమయంలో సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టులోన్యాయ మూర్తిగా ఉన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు కృతజుత చూపాల్సిన సమయం వచ్చిందని రవి వ్యాఖ్యానించారు. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మేము అన్ని పార్టీలను, ఎంపీలను విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆయన జడ్జిగా ఉన్నప్పుడు ఎన్నోకీలక తీర్పులను చెప్పారు. ఆయన ఎప్పుడూ ప్రజల కోణం లో ఆలోచించే వ్యక్తి అని మల్లు రవి వ్యాఖ్యానించారు. తెలుగు కేంద్ర మంత్రులకు లేఖలు రాస్తామని తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలను నిర్వహించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయ్యిందని విమర్శించారు ప్లాన్ ప్రకారం సభల్లో గందరగోళ పరిస్థితులు సృష్టించారని మల్లురవి ఆరోపించారు. అలాగే తెలంగాణ ఎంపీలంతా కలిసి కీలక అంశాలపై కేంద్రప్రభు త్వానికి లేఖలు రాసినట్టు వివరించారు మల్లు రవి. విభజన సమస్యల పరిష్కారం, సెమీకండక్టర్ యూనిట్స్, తెలంగాణలో ఎయిర్ పోర్టులు, మూసీనదీ ప్రక్షాళన వంటి అంశాలపై సంబంధిత మంత్రులకు లేఖలు రాసినట్టు వెల్లడించారు.